

## తప్పు చేసినా.. ఎప్పుడూ నా వెంటే ఉన్నారు




"నేను ఎక్కడికి వెళ్లినా, ఏం చేసినా, ఏ పరిశ్రమలో పనిచేసినా.. 'తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా?' అనే ఆలోచిస్తాను. ఇన్నేళ్ల ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచినందుకు ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాను. మీరంతా నాకంటూ కొక ఐడెంటిటీ, కుటుంబాన్ని ఇచ్చారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు సమంత. ఆమె 'తానా' సభలకు వెళ్లారు. ఈ విషయాన్ని ఓ వీడియో ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అక్కడికి చేరుకున్నాక అభిమానులు చూపించిన ప్రేమ పట్ల భావోద్వేగానికి లోనయ్యారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ "తానా వేడుకల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు పట్టిందంటే నమ్మలేకపోతున్నా. ప్రతి ఏడాది తానా, ఇక్కడ ఉన్న తెలుగువారి గురించి వింటూనే ఉంటాను. నా తొలి చిత్రం 'ఏమాయ చేసావె' నుంచి నన్ను మీ మనిషిలా , మీలో ఒకరిగా చూస్తున్నారు. నాపై ఎంతో ప్రేమను చూపించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు ఇన్ని ఏళ్లు పట్టింది" అంటూ తల వంచి నమస్కారం చేశారు. %సినీ కెరీర్ గురించి చెబుతూ "నటనా జీవితం ఎంతో బావుంది. నటిగా మంచి స్థానంలో ఉన్నాను. ఇప్పుడు నిర్మాతగా కూడా కెరీర్ ప్రారంభించా. ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను మొదలుపెట్టా. 'శుభం'తో తొలి అడుగు వేశా. నార్త్ అమెరికాకు చెందిన తెలుగువారు మా చిత్రాన్ని ఎంతగానో ఆదరించారు, ప్రశంసల వర్షం కురిపించారు. మంచి సక్సెస్ అందించారు. జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా..




## వార్ 2 హక్కులు ఆ సంస్థకే

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'వార్-2' సినిమా తెలుగు రైట్స్‌ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ దక్కించుకొంది. ఈ మేరకు నిర్మాత సూర్యదేవర నాగవంశీ అభిమానులను ఉద్దేశిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. 'సితార ఎంటర్‌టైన్‌మెంట్స్' బేనర్‌పై తెలుగు రాష్ట్రాల్లో 'వార్-2'ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. 'నాకెంతో ఇష్టమైన తారక్ సినిమాతో మళ్లీ మీ ముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఆయన నటించిన రెండు సినిమాలు 'అరవింద సమేత వీర రాఘవ', 'దేవర' మా బేనర్‌పై విడుదలయ్యాయి. ఇప్పుడు హ్యాట్రిక్ కోసం సమయం ఆసన్నమైంది. అభిమానులంతా సిద్ధంగా ఉండండి. 'వార్-2'లో మీరు ఇంతకుముందెన్నడూ చూడని కొత్త ఎన్టీఆర్‌ను చూడనున్నారు. ఆగస్టు 14న సంబరాలు చేసుకుందాం' అంటూ నిర్మాత నాగవంశీ ఓ వీడియోను షేర్ చేశారు. 'వార్-2'ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది.

# టుడే వినోదం

## ఇదేంటి.. కుబేర, స్క్విడ్ గేమ్ ఒకేలా ఉన్నాయి




గత నెలలో థియేటర్లలోకి వచ్చి మంచి విజయం సాధించి భారీ కలెక్షన్లు రాబట్టిన చిత్రం కుబేర . సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తన రెగ్యులర్ శైలికి భిన్నంగా తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంచనాలను మించి రాబట్టింది. అంతేగాక ఈ యేడు టాలీవుడ్ హయ్యస్ట్ గ్రాసర్‌లలో ఒకటిగా నిలిచింది. ధనుష్ నాగార్జున రష్మికల యాక్టింగ్‌కు ప్రశంసలు లభించడంతో పాటు ధనుష్‌కు జాతీయ అవార్డు అవార్డు గ్యారంటీగా వస్తుందన్న చిరంజీవి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అయితే.. ఇటీవలే విడుదలైన ఓ వరల్డ్ ఫేమస్ వెబ్ సిరీస్ స్క్విడ్ గేమ్‌కు, ఈ కుబేర సినిమాకు దగ్గరి పోలికలు, ఒకే తరహాలో ఉన్న సంగతి చాలా మంది గుర్తించక పోయి ఉండొచ్చు. అయితే ఇప్పుడే ఈ క్రింది పైర్తి స్టోరీని చదివేవాక మారే అంటారు అవును.. నిజమే కదా.. నాకెందుకు తట్టలేదు చెప్మా అంటూ మీలో మీరే అనుకోవడం మాత్రం గ్యారంటీ.కుబేర సినిమాలో దేశంలోని బిజినెస్ టైకున్‌ల గేమ్‌లోకి అనుకోకుండా ఓ బిచ్చగాడు (హీరో) మరో ముగ్గురితో కలిసి గేమ్‌లోకి ఎంట్రీ ఇస్తాడు. తన తోటి వారు చనిపోతుండగా నిజాలు తెలుసుకున్న ఆ హీరో అక్కడి నుంచి బయట పడే క్రమంలో తన పేర వేల కొట్ల ఆస్తి ఉందని, ఈ క్రమంలో జరిగిన అన్ని వ్యవహారాలు బయటి ప్రపంచానికి తెలియజేసే ప్రయత్నం చేస్తాడు. అదే సమయంలో తనతో పాటు వచ్చిన బిచ్చగత్తె యువతి బతికే ఉందని, తను గర్భిణిగా ఉండడంతో ఆమెను రక్షించాలని చూస్తాడు. కానీ చివరకు ఆమె ఓ బిడ్డను కని చనిపోతుంది. సినిమా చివరకు వచ్చేసరికి ఆ బిడ్డ బాధ్యత హీరో తీసుకోగా తన పేర ఉన్న వేల కోట్ల ఆస్థికి ఆ బిడ్డే వారసుడని, అతనే కుబేర అని చెప్పి సినిమాకు ఎండ్ కార్డ్ వేస్తారు.

## రణ్‌వీర్ సింగ్ యాక్షన్ బ్లాస్ట్.. అదిరిపోయిన ట్రైలర్!




కాస్త విరామం తర్వాత బాలీవుడ్ స్టార్ రణ్ వీర్‌సింగ్ హీరోగా సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా మాదవన్ , అర్జున్ రామ్‌పాల్ వంటి స్టార్ల అంతా కలిసి నటిస్తున్న భారీ చిత్రం ధమ్‌దార్ గతంలో యూరీ వంటి చిత్రంతో దేశాన్నిషేక్ చేసిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు రచించి, దర్శకత్వం చేయడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. తమిళ బ్యూటీ చియాన్ విక్రమ్ నాన్న ఫేమ్ సారా అర్జున్ కథానాయికగా బాలీవుడ్‌లో అడుగు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ అంటూ 2 నిమిషాల 40 సెకన్ల నిడివితో చిన్నపాటి ట్రైలర్ విడుదల చేశారు. %ఈ ట్రైలర్‌ను చూస్తే ఆధిత్య ధర్,రణ్ వీర్ సింగ్ ఏదో భారీగానే ప్లాన్ చేసినట్లుగా కనిపించింది. అంతేకాదు ఇటీవల వచ్చిన కిల్, జాన్ విక్‌లను మించి మైమరిపించే యాక్షన్ సన్నివేశాలతో కళ్లు బైర్లు కమ్మేలా ఈ వీడియో ఉంది. ఈ ట్రైలర్ చూస్తున్నంత సేపు అహో, ఓహో అనేలా ఉన్నప్పటికీ సినిమా కాన్సెప్ట్ ఏంటనేది కొద్దిగా కూడా అర్థం అయ్యేలా లేదు. ఈ వీడియోను అంతా నరుక్కోవడాలు, పొడవాలు, పోరాట సన్నివేశాలతోనే నింపేశారు. కాగా ఈ సినిమా డిసెంబర్5న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మీరు ఓ సారి ఈ ధమ్‌దార్ ఫస్ట్ లుక్ వీడియోపై లుక్ వేయండి.

## కన్నడ కస్తూరీలు.. హీరో ఎవరైనా సరే తగ్గేదేలే




తెలుగు తెరపై పొరుగింటి సౌందర్యం కొత్తేం కాదు. చాలాసార్లు ఉత్తరాది, కొన్నిసార్లు మలయాళం, ఇంకొన్నిసార్లు తమిళ బ్యూటీలు పాగా వేయడం తెలిసిందే. ఇటీవల కన్నడ కస్తూరీలు మన హీరోల సరసన కనిపించడం ఎక్కువయ్యింది. అగ్రహీరోలు, కుర్ర హీరోలు అనే తేడా లేకుండా... తెలుగు తెరపై కన్నడ పరిమళాలు వెదజల్లుతున్న కొందరు ముద్దుగుమ్మల నేపథ్యం ఇది...అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న భామ ఆషికా రంగనాథ్ కర్ణాటకలోని తుమకూరుకు చెందిన ఈ అమ్మడు కాలేజీలో 'క్లీన్ అండ్ క్లియర్ మిస్ ఫ్రెష్ ఫేస్' పోటీల్లో పాల్గొని రన్నరప్‌గా నిలిచింది. ఆ ఫొటోలు పత్రికల్లో రావడంతో 'క్రేజీ బాయ్'లో అవకాశం వచ్చింది. తర్వాత వరుసగా కన్నడ చిత్రాల్లో నటించి, 2023లో 'అమిగోస్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. 'నన్ను అందరూ అనుష్కలా ఉన్నావని అంటారు. నాకైతే అలా అనిపించదు గానీ, ఓ మంచి నటితో పోల్చడం మాత్రం సంతోషంగా ఉంటుంది' అని చెబుతుంది. ప్రస్తుతం ఈ అందాలభామ సీనియర్ హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ సరసన నటిస్తోంది.

## నో చేంజ్.. చెప్పిన తేదీకే థియేటర్లకు




మూడేళ్ళ క్రితం 2022లో వచ్చిన 'కాంతార' సినిమా కన్నడ చిత్రసీమను గర్వపడేలా చేసింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కన్నడ సినిమాకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టాయి. దశల వారీగా వివిధ భాషల్లో డబ్ అయ్యి అఖండ విజయాన్ని అందుకుని ఉత్తమ నటుడిగా రిషబ్ శెట కి జాతీయ పురస్కారాన్ని అందించింది. 'కాంతార' సినిమా కూడా బెస్ట్ మూవీగా ఎంపికైంది కూడా. %కాగా ఇప్పుడు దానికి ప్రీక్వెల్‌గా కాంతార: చాప్టర్ 1 రూపొందిస్తున్నవిషయం తెలిసిందే. దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం చిత్రీకరణ జరుగుతున్నన్ని రోజులు అనేక అవాంతరాలను ఎదుర్కొంది. గాక మూవీ బృందంలో వరుసబెట్టి నలుగు ఐదుగురు చనిపోవడంతో ఈ చిత్రం ముందు పడుతుందా లేదా అనే సందిగ్ధంలో తేలియాడుతుండగా తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. %సినిమాను ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే అక్టోబర్2 గాంధీ జయంతి రోజునే విడుదల చేయనున్నట్లు ప్రకటిస్తూ మేకర్స్ సోమవారం ప్రకటిస్తూ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టర్ రిలీజ్ చేశారు.

